క్లుప్తంగా

సిప్ పనులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథి

తాడికొండ: రాజధాని అమరావతి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన (కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) మూలధన పెట్టుబడి మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టు పనులు లక్ష్యాలను సాధించాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి డి.లక్ష్మీ పార్థసారథి అధికారులను ఆదేశించారు. శనివారం రాజధాని గ్రామాలైన మల్కాపురం, మందడం, కృష్ణాయ పాలెం, ఎరబ్రాలెం, రాయపూడి ప్రాంతాలలో జరుగుతున్న సిప్ అభివృద్ధి పనులను పరిశీలించారు. రాజధాని గ్రామాల ప్రజలకు మంచినీటి సరఫరా, చెరువుల సుందరీకరణ, వర్షపు నీరు – మురుగునీటి కాలువల నిర్మాణం, వీధి దీపాల కల్పనలకు ఇంజినీరింగ్ అధికారులు సముచిత స్థానం కల్పించాలన్నారు. మందడంలో అభివృద్ధి పనులు జరుగుతుండగా ప్రధాన రహదారిపై జరుగుతున్న వాటర్ పైపులైన్ పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర సచివాలయానికి ప్రధాన మార్గం కావటంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ ఇంజినీరు సీహెచ్ ధనుంజయకు సూచించారు. కృష్ణాయ పాలెంలో గ్రామ అభివృద్ధి పనులు చేస్తుండగా ప్రధాన కూడలి వద్ద జరుగుతన్న హైమాస్ట్ దీపాల ఏర్పాటు పనులను పరిశీలించి మరో 10 రోజులలో వీటిని అందుబాటులోనికి తీసుకురావాలని ఎస్ఈ ఆర్.హనుమంతరెడ్డిని ఆదేశించారు. అనంతరం ఎరబ్రాలెంలో, రాయపూడి గ్రామంలో జరుగుతున్న సిప్ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

జీజీహెచ్‌లో రోగులకు అపరిశుభ్ర ఆహారం

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో రోగులకు పంపిణీ చేసే కోడిగుడ్లపై ఈగలు వాడడం శనివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రోగులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించేలా చూడాల్సిన పర్యవేక్షణ చేయాల్సిన సివిల్ సర్జన్ ఆర్ఎంఓ, చీఫ్ డైటీషియన్, డైటీషియన్, ఇతర అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుండిపోవడం వల్లే కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా ఆహార పదార్థాలను వడ్డిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బహిరంగంగా గొడ్డళ్లతో విన్యాసాలా?

- టీడీపీ జిల్లా అధ్యక్షుడే ఆ పనిచేస్తే సామాన్య కార్యకర్తలు ఏ విధంగా ఉంటారో అర్థం చేసుకోవచ్చు
- నీతులు చెప్పే హోం మంత్రి అనిత ఏం చేస్తోంది?
- బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని బహిరంగంగా బెదిరించిన వారిని వెంటనే శిక్షించాలి
- జరిగిన సంఘటనపై కేసు నమోదు చేయాలి
- డిమాండ్ చేసిన వైఎస్సార్ సీపీ, ప్రజా సంఘాల నాయకులు

తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లి రూరల్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వారు బహిరంగంగా కత్తులు, గొడ్డళ్లు పట్టుకుని తిరిగినా ఎటువంటి కేసులు నమోదు చేయరు. ఎవరైనా వేరేపార్టీ వారు మాట్లాడితే వారిపై కేసులు నమోదు చేసి వెంటనే రాష్ట్ర హోం మంత్రి అనిత ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడతారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఒక నాయకుడు గొడ్డలి పెట్టుకుని నరుకుతానని బహిరంగంగా మాట్లాడినా ఎటువంటి చర్యలు లేవని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నత్త యోనా రాజు, రాష్ట్ర ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొమ్మూరి కనకారావు అన్నారు. శనివారం తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వరరావు గొడ్డలి పట్టుకుని బెదిరించిన విషయమై తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం నత్త యోనారాజు, కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ టీడీపీ వారు వైఎస్సార్ సీపీని గొడ్డలి పార్టీ అంటూ విష ప్రచారం చేస్తున్నారని, అయితే కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట టీడీపీ నాయకులు ధర్నా చేయగా, స్వయంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు గొడ్డలిని గాలిలో ఊపుతూ వైఎస్సార్ సీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని నరికేస్తామంటూ బహిరంగంగా వ్యాఖ్యలు చేశాడన్నారు. ఇంత చేసినా అతనిపై చర్యలు లేవన్నారు. ఇలా బహిరంగంగా గొడ్డలి పట్టుకుని తిరిగి ప్రజలను, అధికారులను, ప్రతిపక్షాల వారిని భయపెడుతున్న పార్టీ తెలుగుదేశం అని, వారిది బాంబుల పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎస్సీ కులానికి చెందిన ఎంతోమందిని తెలుగుదేశం పార్టీకి చెందిన అగ్రవర్ణ నాయకులు బహిరంగంగా నడిరోడ్డుపై నరికి చంపారని, రాష్ట్రంలో హోం మంత్రి అనితమ్మ కనీసం ఇలాంటి సంఘటనపై నోరు మెదపడం లేదు. వైఎస్సార్ సీపీ వారు సినిమా డైలాగులు చెబితే వారిపై పీడీ యాక్ట్ పెట్టి కేసులు నమోదు చేశారని, మరి ఇప్పుడు గొడ్డలి పెట్టుకుని తిరిగిన మీ పార్టీ కర్నూలు అధ్యక్షుడిపై వెంటనే కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, న్యాయవాది బండిరేవు వెంకట నారాయణ రెడ్డి, చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి షణ్ముఖ్, జిల్లా బీసీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బత్తుల దాసు తదితరులు పాల్గొన్నారు.

మొదట 5.. తర్వాత 60

- బయటపడిన ఇంటర్ బోర్డు డొల్లతనం
- సెకండియర్ బోటనీ పరీక్షలో తొలుత 5 మార్కులు..
- కుంగిపోకుండా రీవెరిఫికేషన్‌కు అప్లయి చేసిన విద్యార్థిని కావ్య
- రీవెరిఫికేషన్‌లో 60కి 60 మార్కులు సాధించిన వైనం



రీవెరిఫికేషన్ ఫలితాలు

దుగ్గిరాల: ఇంటర్ మార్కుల విషయంలో తనకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదు అంటోంది ఇంటర్ విద్యార్థిని కార్ల పూడి కావ్య. వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా మంగళగిరి నియాజకవర్గం రేవేంద్రపాడు గ్రామంలో హారిక జూనియర్ ఇంటర్ కళాశాలలో సూతక్కి గ్రామానికి చెందిన కావ్య ఇంటర్ బైపీసీ రెండో ఏడాది పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూడసాగింది. ఫలితాల రోజున ఇంటర్ సెకండియర్ బోటనీ పరీక్షలో కేవలం 5 మార్కులే రావడం చూసి హతాశురాలయింది. అయితే తాను పరీక్ష రాసిన విధానంపై నమ్మకం ఉంచిన కావ్య కుంగిపోకుండా రీవెరిఫికేషన్‌కు ఫీజు కట్టింది. రీవెరిఫికేషన్‌లో 60కి 60 మార్కులు వచ్చాయి. కావ్య 'సాక్షి'తో మాట్లాడుతూ పరీక్ష ఫలితాల రోజు తాను చాలా ఒత్తిడికి లోనయ్యానని, బోటనీ తప్ప అన్నిటిల్లో మంచి మార్కులు వచ్చాయని, అయితే తాను పరీక్ష రాసిన విధానంపై నమ్మకంతో రీవెరిఫికేషన్‌కు అప్లయి చేశానని, అందులో పూర్తిగా 60 మార్కులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేసింది. మార్కుల విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు డొల్లతనం మరోసారి బయటపడినట్లయింది. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఇంటర్ బోర్డు వైఖరిని పలువురు మేధావులు తప్పుపడుతున్నారు.

విద్యార్థిని కావ్య

పచ్చిరొట్ట విత్తన ధరలు ఖరారు

ఉమ్మడి గుంటూరు జిల్లాకు 11,013 క్వింటాళ్ల కేటాయింపు

ఏపీ సీడ్స్ కార్యాలయం ఆవరణలో గోడౌన్‌లో పచ్చిరొట్ట విత్తనాల ప్యాకెట్లు చేస్తున్న సిబ్బంది

కొరిటెపాడు(గుంటూరు): పచ్చిరొట్ట విత్తన ధరలు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖరీఫ్‌లో రాయితీ విత్తన పంపిణీ ప్రక్రియలో భాగంగా ఏటా రైతులకు ఉపయోగపడే పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్న విషయం తెసిందే. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము, పిల్లిపెసర పొలాల్లో చల్లి పూతకు వచ్చిన తర్వాత కలియదున్నితే సేంద్రీయ పదార్థం బాగా పెరుగుతుందని శాస్త్రీయంగా నిరూపితమైంది. దీంతో ఇటీవల ఈ విత్తనాలకు రైతుల నుంచి డిమాండ్ పెరిగింది. ఫలితంగా ప్రభుత్వం రాయితీపై వీటిని అందిస్తోంది. తాజాగా రాయితీ ధరలను ఖరారు చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లా(గుంటూరు, పల్నాడు, బాపట్ల)కు 11,013 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు కేటాయించారు. అందులో గుంటూరు జిల్లాకు 265 క్వింటాళ్ల జీలుగ, 417 క్వింటాళ్ల జనుము, 985 క్వింటాళ్ల పిల్లిపెసర కలిపి మొత్తం 1,667 క్వింటాళ్లు కేటాయించారు. పల్నాడు జిల్లాకు 2,890 క్వింటాళ్లు జీలుగ, 1,900 క్వింటాళ్లు జనుము, 2,304 క్వింటాళ్లు పిల్లిపెసర కలిపి మొత్తం 7,094 క్వింటాళ్లు కేటాయించారు. అలాగే బాపట్ల జిల్లాకు 882 క్వింటాళ్లు జీలుగ, 630 క్వింటాళ్లు జనుము, 740 క్వింటాళ్లు పిల్లిపెసర కలిపి మొత్తంగా 2,252 క్వింటాళ్లు కేటాయించారు. వీటిని 50 శాతం రాయితీతో రైతులకు ఇవ్వనున్నారు. ఏపీ సీడ్స్ ద్వారా వీటిని సరఫరా చేసి రైతులకు పంపిణీ చేయనున్నారు.

గరిష్టంగా ఐదు బ్యాగులు...

జీలుగ విత్తనాలు కిలో పూర్తి ధర రూ.160 కాగా, 50 శాతం రాయితీతో రూ.80 చొప్పున రైతులకు అందజేయనున్నారు. అలాగే జనుము విత్తనాల కిలో పూర్తి ధర రూ.154 కాగా, 50 శాతం రాయితీ పోనూ రూ.77 చెల్లించాలి. పిల్లిపెసర పూర్తి ధర రూ.196 కాగా, 50 శాతం రాయితీ పోనూ రూ.98 చొప్పున రైతులకు విక్రయిస్తారు. జీలుగ, జనుము విత్తనాలు 10 కిలోల ప్యాకెట్ల రూపంలో, పిల్లిపెసర 8 కిలోల ప్యాకెట్ల కింద ఎకరా లోపు రైతులకు ఒక బ్యాగ్, రెండు ఎకరాలకు రెండు బ్యాగులు, మూడు ఎకరాలకు మూడు బ్యాగులు, నాలుగు ఎకరాలకు నాలుగు బ్యాగులు, ఐదు ఎకరాలు, అంత కన్నా ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా ఐదు బ్యాగులు పంపిణీ చేయనున్నారు. రైతు ఆసక్తిని బట్టి మూడు రకాల విత్తనాలు వేర్వేరుగానూ, మూడు రకాల విత్తనాలు కలిపి ఒకే బ్యాగ్ రూపంలోనూ ఇవ్వనున్నారు. మూడు కలిపిన వాటిలో జీలుగ, జనుములు నాలుగు కిలోలు చొప్పున, పిల్లిపెసర రెండు కిలోలు ఉంటాయి. 10 కిలోలు కలిగిన మిక్సింగ్ కిట్ పూర్తి ధర 1,648 కాగా, 50 శాతం రాయితీ పోనూ రూ.824లు చొప్పున రైతులు చెల్లించాల్సి ఉంటుంది. పచ్చిరొట్ట విత్తనాలు అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాల(ఆర్ఎస్‌కే)లో తమ వాటా చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని ఏపీ సీడ్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా మేనేజర్ పి.సుమలత శనివారం 'సాక్షి'కి వివరించారు.

వీవీఐటీయూలో ప్రశిక్షణ మహాభియాన్ ప్రారంభం

మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

పెదకాకాని: భారతీయ జనతా పార్టీ జాతీయవాదానికి, విలువలతో కూడిన రాజకీయాలు, లౌకికవాదానికి కట్టుబడి ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పెదకాకాని మండలంలోని నంబూరు వీవీఐటీ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని మొదటి రోజు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాధవ్ సైద్ధాంతిక పునాది అనే అంశం పై మాట్లాడారు. అనంతరం పలు అంశాలపై నాగోతు రమేష్‌నాయుడు, డాక్టర్ సుహాసిని ఆనంద్, చంద్రమౌళి, అభిలాష్ మాట్లాడారు. సమావేశంలో జిల్లా ప్రశిక్షణ ప్రబారి రాంపల్లి జగన్నాథశాస్త్రి, జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ భీమినేని చంద్రశేఖర్, బిట్ర శివన్నారాయణ, జూపూడి రంగరాజు, మకుటం శివ, దర్శనపు శ్రీను, చిడిపోతు యశ్వంత్, కొత్తూరు వెంకట సుబ్బారావు, యడ్లపాటి స్వరూపరాణి, ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నకరికల్లు: ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని త్రిపురాపురం సమీపంలో అద్దంకి– నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారిపై శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ కె.సతీష్ తెలిపిన వివరాలు.. సంతమాగులూరు మండలం పుట్టావారిపాలేనికి చెందిన షేక్ మస్తాన్‌షరీఫ్(34) ద్విచక్ర వాహనంపై సంతమాగులూరు అడ్డరోడ్డు నుంచి కొండమోడుకు బయలుదేరాడు. మార్గంమధ్యలో మండలంలోని త్రిపురాపురం సమీపంలో హైవే డివైడర్‌ను ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గర్భిణుల వద్దకే వైద్యం

- మొన్నటి వరకు మూడవ అంతస్తులో రక్త, మూత్ర పరీక్షలు
- మెట్లు ఎక్కలేక గర్భిణుల తీవ్ర ఇబ్బందులు
- 'సాక్షి' కథనంతో గ్రౌండ్‌ఫ్లోర్‌కు పరీక్ష కేంద్రం మార్పు
- సమస్య తీరడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న గర్భిణులు, రోగులు

గ్రౌండ్‌ఫ్లోర్‌లో గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నరసరావుపేట టౌన్: ప్రభుత్వ ఏరియా వైద్యశాల్లో గర్భిణుల రక్త పరీక్షల కోసం పడుతున్న తీవ్ర ఇబ్బందులపై గర్భిణుల సహనానికే పరీక్ష అన్న శీర్షికతో 'సాక్షి'లో శనివారం ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న పాత వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో లింగంగుంట్లలో నిర్మించిన 200 పడకల ప్రభుత్వ ఏరియా వైద్యశాల్లో 15 రోజుల క్రితం గైనిక్ విభాగాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే గ్రౌండ్‌ఫ్లోర్‌లో గైనిక్ విభాగాన్ని ఏర్పాటు చేసి రక్త, మూత్ర పరీక్షల నిర్వహణ మాత్రం మూడవ అంతస్తులో ఏర్పాటు చేశారు. ఉన్న లిఫ్ట్ సాంకేతిక సమస్యతో తరుచూ మోరాయిస్తుంది. లిఫ్ట్ సరిగ్గా పనిచేయకపోవటంతో గర్భిణులు రక్త, మూత్ర పరీక్షల కోసం మూడు అంతస్తుల మెట్లు ఎక్కుతూ నానా అవస్థలు పడుతున్నారు. మరొకరి సహాయంతో ఇబ్బందులు పడుతూ పరీక్షల కేంద్రానికి చేరుకుంటున్నారు. దీనిపై స్పందించిన వైద్యాధికారులు రక్త సేకరణ కేంద్రాన్ని గ్రౌండ్‌ఫ్లోర్‌లో శనివారం ఏర్పాటు చేశారు. ఇద్దరు సిబ్బంది అక్కడ విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. వచ్చిన గర్భిణుల వద్ద నుంచి బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించారు.

సాక్షి ఎఫెక్ట్

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా - పలకలూరు బ్రాంచ్

చైతన్య స్కూల్ దగ్గర, ప్రవీణ్ హాస్పిటల్ వెనుక, పేరేచర్ల రోడ్, గుంటూరు-522009. ఫోన్ : 8977513921 Mail: DBPKUR@bankofbaroda.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-4ఎ (రూల్ 8(6) & 9(1) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "విదైతే ఉన్నదో అదే" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/ భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
శ్రీమతి రవీంద్ర అను, భర్త : శ్రీ రవీంద్ర ప్రభాకర్, డి.నెం.9-6-34, 46-1-34, మోటుపల్లివారి వీధి, రైలుపేట, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522001 మరియు శ్రీమతి రవీంద్ర అను, భర్త : శ్రీ రవీంద్ర ప్రభాకర్, డి.నెం.387/ఎ, దోరు నెం.7-6-846/38, రాజీవ్‌గాంధీ నగర్, 6/4,గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522002.	గుంటూరు జిల్లా, గుంటూరు యస్ఆర్ఓ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని గుంటూరు సిటీ, పాత అసెస్‌మెంట్ నెం.46053-01, కొత్త అసెస్‌మెంట్ నెం.51925, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1021051925, డి.నెం.387/ఎ, డి.నెం.7-6-846/38 నందు 147.0 చ॥గ॥లు లేదా 122.09 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఇంటి స్థలము అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ డాబా ఇంటికి సంబంధించిన యావదాస్తి. దీనికి **హద్దులు : తూర్పు :** కాటం శ్రీనివాసరావు యొక్క ఆస్తి – 49 అ॥; **పడమర :** బి. వాల్యా నాయక్ యొక్క ఆస్తి –49 అ॥, **దక్షిణం :** రోడ్డు – 27 అ॥,	డి.31-05-2025 నాటికి రూ. 40,95,620.50 పై॥ (అక్షరాల నలభై లక్షల తొంభైఐదు వేల ఆరు వందల ఇరవై రూపాయలు మరియు పైసలు యాభై మాత్రమే) ప్లస్ డి. 01-06-2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ ఇతర ఛార్జీలు కలుపుకొని మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.	04-06-2026 మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	1. రూ.46,13,841/- 2. రూ.4,61,384.1 3. రూ.20,000/-	(నిర్మాణాత్మకంగా)	డి.20-05-2026 నుండి డి.03-06-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (మందస్తు అపాయింట్‌మెంట్ తో మాత్రమే)

ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.

ఉత్తరం : చిట్టిపోతుల వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి –27 అ॥. ఈ హద్దుల మధ్యగల 147 చ॥గ॥లు లేదా 122.09 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఇంటి స్థలము అందులో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ డాబా ఇంటికి సంబంధించిన అన్ని అనుభుక్తపు హక్కులతో సహా ఆస్తి.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://Baanknet.com లింకును చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నెం.: 8977513921 నందు సంప్రదించగలరు.

ప్రదేశం : పలకలూరు, తేది : 16-05-2026 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

- నర్సింగ్(MPHW), ల్యాబ్ టెక్నీషియన్ (MLT), అగ్రికల్చర్‌అసిస్టెంట్, వెటర్నరీఅసిస్టెంట్, జనరల్ నర్సింగ్(GNM), M.S.M కాలేజి, గోరంట్ల, GNT. 7386706839, 7780494839, 7386406839
- KSR Acadamy of LAW నరసరావుపేటలోని పాతూరు నందు AIBE & LAW క్లాసులు నిర్వహించబడును. సంప్ర: 9948548749, 8519819399

REAL ESTATE

- GNT LR కాలని 6వ లైను చివర క్రొత్త ఇల్లు 58 అ॥, ద/పే, 101 గ॥, IRR భగత్‌సింగ్ నర్సరీ వద్ద 115 గ॥, వ/పే, 7 సం॥ ఓల్డ్, G+1 బిల్డింగ్ 78 అ॥, 1% కమీషన్, సంప్ర: 80197 45977
- గుంటూరు, రైలుపేట 3 వంతెనలకు దగ్గర తలకపట్టి బిర్యానీ పాయింట్ దగ్గర తూర్పు ఫేసింగ్ 105గజాల, అన్ని వ్యాపారములకు అనుకూలమైన భాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆9440644248
- Open Plot విస్తీర్ణం 4168.27 చ.గజాల ప్లాటు నెం. 622 అమ్మకానికి కలదు. APIIC గ్రోత్‌సెంటర్, గుండ్లపల్లి,ఒంగోలు జిల్లా AP. సంప్ర : సురేష్. 9133343652

FLAT FOR SALE

- గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు- అగతవర ప్పాడు రోడ్డు, బాపూజి రామసేతు బ్రాంచుకు దగ్గర SSS స్వగృహ అపార్ట్‌మెంట్‌లోని కొత్త 3BHK ఫ్లాట్ నెం.504 (1525చ॥అ॥ల) అమ్మకమునకు కలదు. ✆9440644248
- లక్ష్మీనియలం గేటెడ్ కమ్యూనిటి శ్యామల నగర్, గుంటూరు నందు వెస్ట్‌ఫేసింగ్ డబుల్ బెడ్‌రూమ్ Fully Finished 1430 SFT 55లక్షలు మాత్రమే✆9121286882 / 81
- అమరావతిరోడ్ అలా హాస్పిటల్ దగ్గర్లో SL గ్రౌండ్ 3వ ఫ్లోర్ 2BHK N/E కార్నర్ ఫ్లాట్ 46.2 చ॥గ॥. కార్ పార్క్, మున్సిపల్ వాటర్ @ 45 ల॥, స్పాట్ Reg. లోన్ సౌకర్యం. 94911 87347
- Fully Furnished 2BHK Flat for Sale in Nallapadu. Ready to Occupy, No GST, For details: Contact: 9553588834

HOUSE FOR SALE

- గుంటూరు, బ్రాడీపేట 4/16లో నెలకు 38వేలు అద్దె వచ్చు 88.4చ.గ.లలో నిర్మించిన G+1+ రేకులు నార్త్ ఫేసింగ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. 77996 58856
- చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్‌రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ ✆ 99492 18899, 70933 21399

LAND FOR SALE

- గుంటూరు-మంగళగిరి రోడ్, ఒమెగా కిమ్స్ శిఖర హాస్పిటల్స్ దగ్గర్లో టెలిఫోన్ కాలనీలో 650చ॥గ॥ స్థలం అమ్మకము, గజం:26,000/-✆99493 99632
- అమరావతి-క్రోసూరు మెయిన్‌రోడ్‌కు ప్రక్కనే ఉన్న 1-55సెంట్లు(తురగావారిపాలెం వద్ద) బావి, కరెంటు, మోటారు ఉన్న మెట్టభూమి అమ్మకము✆ 8374372147, 9949284105

PLOT FOR SALE

- గుంటూరు జిల్లా చేబ్రోలు టౌన్ నందు 5 సెంట్లు ప్లాట్ మెయిన్‌రోడ్డుకు దగ్గరలో అమ్మకానికి కలదు. రెసిడెన్షియల్ ప్లాటు ఇంట్ల మధ్యలో కలదు. ✆ 9966990898
- అమరావతి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ సరిపూడి ORR దగ్గరలో ఓపెన్ ప్లాట్స్ రీజనబుల్ ధరలో చ.గ. 11999/- స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం, 99300 37605

TOLET COMMERCIAL

- ఆఫీసులకు, మంచి ఇంటీరియర్స్ తో, ఉత్తరం ఫేసింగ్ బిల్డింగ్, కారు పార్కింగ్ తో, మంచి లోకేషన్ లో అద్దెకు కలదు. అరండల్‌పేట 13/2, గుంటూరు. 9493445394, 9553199222

TO-LET

- గోడౌన్ అద్దెకు కలదు. 30 వేల స్క్వేర్ ఫిట్ (SFT), 5ఎమైలు, ప్రత్తిపాడు రోడ్. 200KV కరెంట్ కలదు. కావల్సినవారు సంప్ర ✆9491663766

OLD BUILDING

- పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిట